# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 302 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | బుధవారం | 11-12 -2024 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.


### మరోసారి హస్తినకు
# సీఎం రేవంత్

పలువురు కేంద్ర మంత్రులను కలిసే అవకాశం



- కుటుంబ సభ్యులతో కలిసి మూడు రోజుల జర్నీ
- రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి చర్చించే అవకాశం
- గ్రాంట్ల విడుదల చేయాలనీ కేంద్ర మంత్రులను కోరే అవకాశం

**హైదరాబాద్, డిసెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ పర్యటనకు వెళు న్నారు. ఈసారి ఒంటరిగా కాకుండా.. కుటుంబ సమేతంగా హస్తినకు వెళ్తున్నారు రేవంత్ రెడ్డి. మొదట ఢిల్లీకి వెళ్లి.. అటు నుంచి రాజస్థాన్‌లోని జైపూర్‌కు వెళ్లనున్నారు. ఈ నెల 11, 12, 13 తేదీల్లో సీఎం రేవంత్ రెడ్డి.. అక్కడే ఉండనున్నట్టు అధికారిక వర్గాలు తెలిపారు. కాగా.. మంగళవారం సాయంత్రమే శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఢిల్లీకి పయనం కానున్నారు. అక్కడి నుంచి జైపూర్‌కు వెళ్లనున్నారు.

-మిగతా 2 లో



## ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల ఇన్సూరెన్స్

- ఏడాదికి రూ.5000, ఆడపిల్లల పెళ్లిళ్లకు రూ.1 లక్ష సాయం
- ఆటో డ్రైవర్లపై అరవింద్ కేజ్రీవాల్ హామీల వర్షం

**న్యూఢిల్లీ,** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆటో డ్రైవర్లపై ఆమ్? ఆద్మీ పార్టీ-ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ హామీల వర్షం కురిపించారు. ఢిల్లీ ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల వరకు లైఫ్? ఇన్సూరెన్స్? ప్రకటించారు. దీంతో పాటు రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా కూడా ప్రకటించారు. అంతేకాకుండా

-మిగతా 2 లో



## మీడియా పై మోహన్ బాబు దాడిని తీవ్రంగా ఖండించిన ప్రోగ్రెసివ్ జర్నలిస్టుల సంఘం...

- డిజిపిని కలుస్తామని వెల్లడి...
- కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ అవార్డును వెంటనే వెనక్కి తీసుకోవాలి
- -ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలని డిమాండ్...
- -వ్యవస్థలో మీడియా పై దాడులు అరికట్టాలని సీఎం ను డిమాండ్ చేసిన ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ నేతలు...
- -ఇది తీవ్రమైన విషయం...
- -పిజెఏ రాష్ట్ర అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఏనుగుల వీరాంజనేయులు, అబ్బగోని అశోక్ గౌడ్, నక్కా మల్లికార్జున్

**హైదరాబాద్, డిసెంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** వాస్తవాలను ప్రజలకు చూపించే ప్రయత్నం చేసిన మీడియాపై సినీ నటుడు మోహన్ బాబు దాడి చేయడాన్ని ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ప్రశ్నిస్తే దాడులు చేస్తారా అని జర్నలిస్టుల సంఘము రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏనుగుల వీరాంజనేయులు, అబ్బగోని అశోక్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నక్కా మల్లికార్జున్ ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలను తమ సంఘం తీవ్రంగా పరిగణిస్తుందని అన్నారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర డిజిపిని కలుసుకుని ఫిర్యాదు చేస్తామని కూడా స్పష్టం చేశారు. భారత రాజ్యాంగంలోని పత్రిక వ్యవస్థకు రాజ్యాంగ నిర్మాతలు నాల్గవ స్థానాన్ని కల్పించిన విషయాన్ని యూనియన్ ప్రతినిధులు గుర్తు చేశారు. పాత్రికేయుల రక్షణ కోసం ఎంత

-మిగతా 2 లో




## కరోనా మహమ్మారి కనీవినీ ఎరగని విపత్తు

- కొవిడ్ వ్యాక్సిన్ ప్రజల ప్రాణాలను కాపాడింది
- సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్రం
- వ్యాక్సిన్ వల్ల తమ పిల్లలు మృతి చెందారంటూ పిటిషన్

**న్యూఢిల్లీ,** కరోనా సమయంలో కొవిడ్ వ్యాక్సిన్ ప్రజల ప్రాణాలను కాపాడిందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు సుప్రీంకోర్టుకు తెలిపింది. కరోనా వ్యాక్సిన్ కారణంగా తమ పిల్లలు మృతి చెందారంటూ

-మిగతా 2 లో







### ఆచారి కి రాష్ట్ర బీజేపీ పగ్గాలు అప్పగించాలని
## హై కమాండ్ కి కార్యకర్తల విజ్ఞప్తి

- -ఆరెస్సెస్ పునాదుల నుంచి వచ్చిన వ్యక్తి
- -రైతు ఉద్యమాలు చేయడంలో దిట్ట,నిబద్ధతకు ప్రతీక తల్లోజు ఆచారి
- -ఆచారికి న్యాయం కోసం కార్యకర్తల ఆరాటం
- -బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి తగిన వ్యక్తి, పార్టీని అధికారంలోకి తీసుకురాగల సత్తా ఉన్న నాయకుడు

**హైదరాబాద్, డిసెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** బీజేపీ సీనియర్ నాయకుడు తల్లోజు అచారి, తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో సాధించిన విజయాలు, పార్టీ పట్ల ఆయన నిరంతర కృషి, నిస్వార్థమైన త్యాగాలు ఇప్పుడు తెలంగాణ బీజేపీకి అతను రాష్ట్ర అధ్యక్షుడిగా అత్యుత్తమ ఎంపికగా మారారు. ఆరెస్సెస్ పునాదుల్లో పెరిగిన అచారి, ప్రజాసేవలో తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయనకి రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవి ఇవ్వాలని కార్యకర్తలు అధిష్టానానికి పెద్దఎత్తున విజ్ఞాపనలు చేస్తున్నారు.

**ఆరెస్సెస్ నుంచి బీజేపీకి నిబద్ధత**

ఆరెస్సెస్‌లో నాయకత్వ లక్షణాలు అలవరచుకుని,

-మిగతా 2 లో



### ఈనెల 17న తెలంగాణలో
## రాష్ట్రపతి పర్యటన

- ఈ నెల 17 నుంచి 21 వరకు హైదరాబాద్‌లో రాష్ట్రపతి
- 24 గంటలు పాములు పట్టే బృందాన్ని ఏర్పాటు చేయాలని సీఎస్ ఆదేశం

**హైదరాబాద్** ఈ నెల 17 నుంచి తెలంగాణలో రాష్ట్రపతి పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా ఈ నెల 17 నుంచి 21 వరకు రాష్ట్రపతి హైదరాబాద్‌లో ఉంటారని సీఎస్ తెలిపారు. రాష్ట్రపతి పర్యటనను సంతృప్తికరంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. తగిన రీతిలో విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులను శాంతికుమారి

-మిగతా 2 లో




## గ్రూప్ 2 పరీక్షలు యథాతథం

- వాయిదాకు హైకోర్టు నిరాకరణ

**హైదరాబాద్, డిసెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణ గ్రూప్ 2 పరీక్షలు మరో నాలుగు రోజుల్లో జరగనున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే హాల్ టికెట్లు కూడా టీజీపీఎస్సీ విడుదల చేసింది. అయితే గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేయాలని కోరుతూ కొందరు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. వీటిని సోమవారం విచారించిన హైకోర్టు వాయిదాను తిరస్కరించింది.

-మిగతా 2 లో

# మరోసారి హస్తినకు సీఎం రేవంత్

(మొదటి తరువాయి)

జైపూర్‌లో తమ బంధువుల వివాహ వేడుక ఉండగా.. దానికి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరుకానున్నారు. జైపూర్‌లో వివాహ కార్యక్రమానంతరం.. రేవంత్ రెడ్డి మళ్లీ ఢిల్లీకి చేరుకోనున్నట్టు తెలుస్తోంది. ఓవైపు.. బంధువుల పెళ్లికి హాజరవటమే కాకుండా.. మరోవైపు రాజకీయ వ్యవహారాల్లో కూడా రేవంత్ రెడ్డి పాల్గొననున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో.. పలువురు కేంద్ర మంత్రులను కలిసేందుకు ఇప్పటికే రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్లు కూడా తీసుకున్నట్టు సమాచారం. వివిధ పథకాల కింద రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ఆయా శాఖల నుంచి గ్రాంట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రులను కోరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు.. ఈ మూడు రోజుల పర్యటనలో భాగంగానే.. సీఎం రేవంత్ రెడ్డి ఏఐసీసీ నేతలతో కూడా భేటీ అయ్యే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. పీసీసీ కార్యవర్గం ఏర్పాటుపై చర్చించే అవకాశం ఉండటంతో.. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపా దాస్‌మున్షీ కూడా ఢిల్లీలో అందుబాటులో ఉండన్నట్టు సమాచారం. వీటితో



పాటు.. రేవంత్ రెడ్డి ఎప్పుడు ఢిల్లీకి వెళ్లినా వినిపించే.. ఇప్పుడో అప్పుడో అంటూ ఊరించే.. మంత్రివర్గ విస్తరణ అంశం కూడా అధిష్ఠానం దగ్గర ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉండొచ్చన్న చర్చ కూడా జరుగుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో.. ఈ నెలాఖరులోగా మంత్రివర్గ విస్తరణపై ఈసారైనా ఓ నిర్ణయం వెలువడుతుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. అటు ఫ్యామిలీ టూర్.. ఇటు పొలిటికల్ టూర్ రెండూ కలిపి మూడు రోజుల పాటు రేవంత్ రెడ్డి బిజీబిజీగా గడపనున్న నేపథ్యంలో ఈ పర్యటనకు సర్వత్రా ప్రాధాన్యత సంతరించుకుంది.

# ఆచారి కి రాష్ట్ర బీజేపీ పగ్గాలు అప్పగించాలని హై కమాండ్ కి కార్యకర్తల విజ్ఞప్తి

(మొదటి తరువాయి)

జాతీయతను ఆచరణలో చూపుతూ అచారి, బీజేపీ సిద్ధాంతాలను తెలంగాణ సమాజానికి పరిచయం చేశారు. ఆయనే బీజేపీ ఆశయాల స్ఫూర్తిగా నిలిచారు. పార్టీ కోసం తన జీవితాన్ని అర్పించి, నిస్వార్థంగా పనిచేశారు.

**రైతుల హక్కుల కోసం పోరాటాలు:**
సాగునీటి సమస్యలపై పాదయాత్రలు చేస్తూ, అమరణ దీక్షలు చేపట్టి రైతుల జీవనోపాధిని కాపాడారు.

**పల్లెలకు విద్యుత్ అందించిన నాయకుడు:**
గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించారు.

**నక్సలైట్ దాడులను ఎదుర్కొన్న ధైర్యవంతుడు:**
నక్సలైట్ దాడులు ఎదురైనా తన నిబద్ధతను కాదనుకోని ప్రజలకోసం పని చేశారు.

**పార్టీని విడిచిపెట్టని నిజమైన నాయకుడు :**
అనేక రాజకీయ ప్రలోభాలు వచ్చినా అచారి తన నమ్మకాన్ని బీజేపీ పట్ల ఉంచారు. ఇతర పార్టీలు పదవుల ఆఫర్లు ఇచ్చినా, తన సిద్ధాంతాలకు



నమ్మకంగా ఉంటూ పార్టీ కోసం పని చేశారు.

**కార్యకర్తల డిమాండ్:**
బీజేపీ కార్యకర్తలు ఇప్పుడు అచారిని రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించాలని జోరుగా కోరుతున్నారు. "40 ఏళ్లుగా పార్టీ కోసం తన జీవితాన్ని అర్పించిన అచారికి గౌరవం ఇచ్చి రాష్ట్ర అధ్యక్ష పదవిని కట్టబెట్టాలి. తెలంగాణలో బీజేపీని బలోపేతం చేయడంలో ఆయనకు అపారమైన సామర్థ్యం ఉంది" అని కార్యకర్తలు పేర్కొంటున్నారు.

**తెలంగాణలో బలమైన నాయకత్వం:**
అచారి త్యాగాలు, ప్రజలపై ఉన్న ప్రభావం, మరియు పార్టీ పట్ల ఆయన అంకితభావం బీజేపీకి పెద్ద బలం. రాష్ట్ర అధ్యక్షుడిగా ఆయన నియామకం బీసీ వర్గాలకు గౌరవాన్ని తీసుకురావడంతో పాటు, బీజేపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుంది.


**బీజేపీకి విజయం దిశగా మార్గదర్శి:**
అచారి నాయకత్వంలో బీజేపీ తెలంగాణలో మరింత బలపడుతుంది. ప్రజల సమస్యల పరిష్కారంలో తన ప్రతిభను నిరూపించిన అచారి, బీజేపీని తెలంగాణలో గెలుపు దిశగా నడిపించగల నాయకుడిగా నిలుస్తాడు. తెలంగాణలో బీజేపీకి మార్గదర్శిగా, నిస్వార్థ నాయకత్వానికి ప్రతీకగా అచారిని రాష్ట్ర అధ్యక్షుడిగా చూడాలని కార్యకర్తలు కోరుతున్నారు. చూడాలి పార్టీ అధిష్ఠానం ఇప్పటికైనా ఆచారికి సముచిత స్థానం కల్పించి గౌరవిస్తుందో లేదో.

# మీడియా పై మోహన్ బాబు దాడిని తీవ్రంగా ఖండించిన ప్రోగ్రెసివ్ జర్నలిస్టుల సంఘం...

(మొదటి తరువాయి)

దూరమైనా వెళ్తామని వారు పేర్కొన్నారు. తక్షణమే మీడియా పై దాడి చేసిన మోహన్ బాబు పై వెంటనే కేసు నమోదు చేయాలని, తగు చర్యలు తీసుకోవాలని బేషరతుగా క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దాడులు చేస్తే రాజ్యాంగపరంగా సంక్రమించిన హక్కులను హరించినట్టే అవుతుందని వారు స్పష్టం చేశారు. దీనికి సంబంధించి ఎప్పటికప్పుడు సుప్రీంకోర్టు ఇస్తున్న ఆదేశాలను వ్యవస్థలో సీరియస్ గా పరిగణించకపోవడం విడ్డూరంగా ఉన్నదని వారు వ్యాఖ్యానించారు.


భారత ప్రభుత్వం మోహన్ బాబు కి ఇచ్చిన పద్మ అవార్డును వెనక్కి తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవస్థ పట్ల గౌరవం లేని వ్యక్తి మోహన్ బాబు అని అతన్ని వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలని ప్రోగ్రెసివ్ జర్నలిస్టుల సంఘం డిమాండ్ చేసింది.



# గ్రూప్ 2 పరీక్షలు యథాతథం

(మొదటి తరువాయి)

డిసెంబరు 15, 16 తేదీల్లో జరగనున్న పరీక్షలకు ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని, ఈ పరిస్థితుల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. కాగా డిసెంబరు 16న రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) పరీక్షలున్నందున గ్రూప్ 2ను వాయిదా వేయాలని కోరుతూ టీజీపీఎస్సీకి ఇచ్చిన వినతిపత్రంపై స్పందించకపోవడాన్ని సవాలు చేస్తూ ఆర్.జ్యోతి అనే అభ్యర్థితోపాటు వివిధ జిల్లాలకు చెందిన సుమారు 22 మంది అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ పుల్లా కార్తీక్ ఇరు పక్షాల వాదనలు విన్నారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ డిసెంబర్ 16న గ్రూప్ 2 కి సంబంధించి పేపర్ 3, 4 పరీక్షలు ఉన్నాయని, అదేరోజు ఆర్ఆర్‌బీ పరీక్ష కూడా ఉందని అన్నారు. రెండింటికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఒక పరీక్ష రాస్తే మరో పరీక్షను కోల్పోవల్సి వస్తుందని, అందువల్ల గ్రూప్ 2 పరీక్షలను రీషెడ్యూల్ చేయమని కోరుతూ టీజీపీఎస్సీకి నవంబరు 25న వినతిపత్రం




ఇచ్చినా పట్టించుకోలేదన్నారు.ఇక మరోవైపు టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది రాజశేఖర్ వాదనలు వినిపిస్తూ.. 783 పోస్టులకు 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని, ఇప్పటికే హాల్‌టికెట్లు కూడా డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపారు. పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయన్నారు. కేవలం 22 మంది కోసం పరీక్ష వాయిదా వేస్తే కొందరికే ప్రయోజనం ఉంటుందని, మిగతా లక్షల మంది అభ్యర్థులు నష్టపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి పరీక్ష ఏర్పాట్లన్నీ పూర్తయినందున.. ఈ స్థాయిలో పరీక్షలు వాయిదా వేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌పై వివరణ ఇవ్వాలంటూ టీజీపీఎస్సీకి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 6కు వాయిదా వేసింది.కాగా తెలంగాణలో గ్రూప్ 2 పరీక్షల హాల్ టికెట్లు తాజాగా విడుదలయ్యాయి. డిసెంబర్ 15, 16 తేదీల్లో జరగనున్న ఈ పరీక్షల హాల్‌టికెట్లను టీజీపీఎస్సీ తన అధికారిక వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకునేందుకు అందుబాటులోకి లింక్ తీసుకు వచ్చింది. మొత్తం 4 పేపర్లకు ఈ పరీక్షలు ఉంటాయి. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో ఈ పరీక్షలు జరగనున్నాయి. ఈ పోస్టుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5.51లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరంతా పరీక్షకు హాజరుకానున్నారు. ఇతర సమాచారం కోసం టీజీపీఎస్సీ హెల్ప్‌లైన్ నంబర్లు 040-22445566/ 23542185/23542187ను సంప్రదించవచ్చు.

# ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల ఇన్సూరెన్స్

(మొదటి తరువాయి)

ఆటో డ్రైవర్ల కూతుళ్ల పెళ్లిళ్లకు రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆటోవాలాలకు యూనిఫాం అలవెన్స్? కింద ఏడాదికి రెండు సార్లు రూ.2,500 చొప్పున ఇస్తామని చెప్పారు. ఆటో డ్రైవర్ల పిల్లలకు ఉచిత కోచింగ్ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు సోమవారం కోండ్లి నియోజకవర్గంలోని ఓ ఆటో డ్రైవర్ కుటుంబ సభ్యులతో కేజ్రీవాల్ మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం హామీలు ప్రకటించారు. ఈ సందర్భంగా 'పూచో' యాప్?ను ప్రారంభించారు అరవింద్ కేజ్రీవాల్. రిజిస్టర్డ్? ఆటో డ్రైవర్ల మొబైల్? నంబర్స్?తో ఓ డేటాబేస్?ను దిల్లీ? ఇంటిగ్రేడెట్ మల్టీ మోడల్ ట్రాన్సిట్ సిస్టమ్? అభివృద్ధి చేసింది. ఈ యాప్ ద్వారా ప్రయాణికులు డ్రైవర్? నంబర్?కు కాల్? చేసి రైడ్ బుక్? చేసుకోవచ్చు.ఇదిలా ఉండగా, దిల్లీలో ఉన్న 70 అసెంబ్లీ స్థానాలకు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలు జరగనున్నాయి. బీజేపీ, కాంగ్రెస్?తో హోరాహోరీగా పోరాడుతున్న ఆప్?, వరుసగా మూడోసారి అధికారాన్ని దక్కించుకోవాలని తహతహలాడుతోంది.

# కరోనా మహమ్మారి కనీవినీ ఎరగని విపత్తు

(మొదటి తరువాయి)

ఇద్దరు మహిళల తల్లిదండ్రులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పీవీ వరాలేతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ జరిపింది. కేంద్రం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటీ వాదనలు వినిపించారు. కొవిడ్-19 మహమ్మారి కనీవినీ ఎరగని విపత్తు అన్నారు. వ్యాక్సిన్ పంపిణీ కారణంగా ప్రజల ప్రాణాలు నిలబడ్డాయన్నారు. వ్యాక్సినేషన్, దాని దుష్ప్రభావాల అంశాన్ని సుప్రీంకోర్టు ఇప్పటికే సమగ్రంగా పరిశీలించిందన్నారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ... వ్యాక్సిన్ విషయంలో ఎలాంటి వివాదం లేదని, కానీ ఆ వ్యాక్సినేషన్ తర్వాతే వారు చనిపోయారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. వీరి మృతిపై నిపుణులతో కూడిన వైద్య బృందాన్ని ఏర్పాటు చేయడం, పోస్టుమార్టం నివేదికను ఇవ్వడం, నిర్దేశించిన కాల వ్యవధిలో దర్యాప్తు పూర్తి చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. ఇరువురి వాదనలు విన్నసుప్రీంకోర్టు పిటిషన్‌ను విచారణకు స్వీకరిస్తున్నట్లు తెలిపింది.

# ఈనెల 17న తెలంగాణలో రాష్ట్రపతి పర్యటన

(మొదటి తరువాయి)

ఆదేశించారు. పాములు పట్టేవారిని నియమించి పాము పట్టే పనిని ముందుగానే పూర్తి చేయాలని అటవీశాఖ అధికారులకు సూచించారు. రాష్ట్రపతి నిలయంలో 24 గంటలూ పాములు పట్టే బృందాన్ని ఏర్పాటు చేయాలని సీఎస్ ఆదేశించారు. అలాగే, సమన్వయంతో నిలయం పరిసరాల్లో కోతుల బెడదను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను నియమించాలన్నారు. తేనెటీగలను పట్టుకోవడం ముందుగానే జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రాష్ట్రపతి నిలయం సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని, జారీ చేసినవన్నీ ముందుగానే పరిష్కరించేలా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. పోలీసు శాఖ తగిన భద్రతా ఏర్పాట్లు, సరైన ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని సూచించారు. అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయాలని కోరారు. వైద్యారోగ్యశాఖ సహాయక సిబ్బందితోపాటు అర్హులైన వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అవసరమైన బారికేడ్లు, ఇతర ఏర్పాట్లు చేయాలని శాఖను ఆదేశించారు. రాష్ట్రపతి బస చేసే ప్రదేశం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని శాఖను ఆదేశించారు. అన్ని వేదికల వద్ద అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖకు చెప్పారు.

# కేటీఆర్ ఇప్పుడు ఒక ఎమ్మెల్యే మాత్రమే

-కేటీఆర్, కవితకు కుక్క కూడా ఓటు వేయదు

-బీజేపీ ఎంపీ అర్వింద్ తీవ్రవ్యాఖ్యలు



**హైదరాబాద్,**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీజేపీ నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ... కేటీఆర్, కవితలకు వచ్చే ఎన్నికల్లో కుక్క కూడా ఓటు వేయదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ ఇప్పుడు ఒక ఎమ్మెల్యే మాత్రమేనని గుర్తుంచుకోవాలని సూచించారు. తాను ఎప్పుడూ ఫైర్ బ్రాండ్‌నే అని మీడియా ప్రతినిధులు అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. నా బండి నా చేతిలోనే ఉందని... సమయాన్ని బట్టి తాను గేర్ మారుస్తానని, అప్పుడే స్పీడ్ మారుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో తెలంగాణ తల్లి విగ్రహం పేరుతో పిచ్చి రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు.

# జ్ఞానవాహిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో చూచి వ్రాయు పరీక్షల నిర్వహణ



**ఆమనగల్లు, డిసెంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జ్ఞానవాహిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో "12వ సంవత్సరం చూచి వ్రాయు పరీక్ష" నిర్వహించారు. ఈ పరీక్షల్లో ఆమనగల్, మాడుగుల, కర్తాల్, తలకొండపల్లి మండలాల నుండి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు 6వ నుండి 10వ తరగతుల వరకు తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు సుమారు 500 మంది పాల్గొన్నారు. పరీక్షలు వాసవి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆమనగల్ MEO పాండు హాజరై, ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో పఠన సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. జ్ఞానవాహిని ఫౌండేషన్ అధ్యక్షుడు రవీంద్రానంద్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, కోశాధికారి కాడిగె సత్యం, ఫౌండర్ రంగారావు, జిహెచ్ఎం రామనాథం, నరసింహబిక్కుమళ్ళ, డాక్టర్ శ్రీనివాస్, యాదగిరి, జగదీష్, నరసింహ, శ్రీనివాస్, సతీష్, సురేష్, మూర్తి సార్, సాయిబాబా, ప్రసాద్, రామకృష్ణ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడ బిడ్డ పెళ్లి కి పెద్ద మనసు చాటుకున్న జర్పుల దశరథ్ నాయక్

**– పేదింటి ఆడ కూతురు వివాహానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పట్టుచీర, 21 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్**



పెళ్లికూతురు పట్టుచీర అందజేస్తున్న ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్

**కడ్తాల్ డిసెంబర్ 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కడ్తాల్ మండల కేంద్రంలోని ఆరవ వార్డుకు సంబంధించిన కేశని బాలమ్మ.. కీర్తిశేషులు శివ దంపతుల కుమార్తె మాధవి వివాహానికి కడ్తాల్ మండలం మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ గారు పట్టుచీర పెట్టి 21 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. వారి కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో ఆడపిల్ల పెళ్లి చేయడానికి ఎంతో ఇబ్బంది పడే ఈ రోజుల్లో ఆ విషయాన్ని గ్రహించిన రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ దశరథ్ నాయక్ గారు పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు పట్టుచీర 21 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారు. మండల కేంద్రంలో నిరుపేద ఆడపిల్లల పెళ్లిళ్లకు మా ట్రస్ట్ నుండి ఇంకా సేవ చేయడానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. %ఖుఎం% చైర్మన్ వెంకటేష్ గుప్తా, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, మాజీ ఎంపిటిసి గోపాల్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కడారి రామకృష్ణ, నాయకులు మంగళపల్లి నరసింహ, లాయక్ ఆలి,లక్ష్మణ చారి, అశోక్ రామచంద్రయ్య, పాండు, రాఘవేందర్ ,గణేష్ పాండు నాయక్, మహేష్, కొప్పుకృష్ణ ,అంజి శ్రీకాంత్, శ్రీను, యాదయ్య, క్యామ వెంకటేష్, కిషన్, శ్రీను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్‌లో సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సమస్యలను పరిష్కరించండి

**– ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**



**న్యూఢిల్లీ, డిసెంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తాండూర్‌లో ఉన్న సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) లో నెలకొన్న అనేక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామిని కలిసి బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి వినతిపత్రం సమర్పించారు. సీసీఐ లో ఉత్పత్తి గణనీయంగా పడిపోయిందని, ఉత్పత్తి ఎక్కువగా పెంచాలని మంత్రిని కోరారు. సీసీఐ కార్మికులు మరియు వారి కుటుంబాల కోసం తాండూర్‌లో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని, ఉద్యోగులకు సంబంధించిన ఇతర సమస్యలను పరిష్కరించి సీసీఐను మరింత బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు.

# ఎస్.ఎం. కృష్ణ జ్ఞాపకాలు- కెన్నెడీ గెలుపులో ప్రత్యేక చాప్టర్



**బెంగళూరు, డిసెంబర్ 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కర్ణాటక రాజకీయాల్లో దశాబ్దాలపాటు వెలుగొందిన సీనియర్ నేత, మాజీ ముఖ్యమంత్రి ఎస్.ఎం. కృష్ణ మరణం దేశవ్యాప్తంగా విషాదాన్ని నింపింది. ఆర్థిక, ఐటీ రంగాల్లో కర్ణాటకను ముందుకు తీసుకెళ్లడమే కాకుండా, అంతర్జాతీయ రాజకీయాల్లోనూ ఆయన పేరొందారు.

**కెన్నెడీ ప్రచారంలో కీలక పాత్ర:**
1960లో అమెరికా అధ్యక్ష ఎన్నికల సందర్భంగా జాన్ ఎఫ్. కెన్నెడీ గెలుపు కోసం భారతీయ అమెరికన్లు నివసించే ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించిన విశేషం ఎస్.ఎం. కృష్ణ జీవితంలో ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలిచింది. అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసిస్తూ, భారతీయ అమెరికన్లను ఓటింగ్ ప్రక్రియలో చురుకుగా పాల్గొనడానికి ప్రేరేపించారు.
కెన్నెడీ గెలుపు తర్వాత, 1961లో కెన్నెడీ స్వయంగా లేఖ రాస్తూ, "మీ కృషి లేకుండా నా గెలుపు సాధ్యమయ్యేది కాదు" అంటూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ జ్ఞాపకాన్ని ఎస్.ఎం. కృష్ణ చాలాసార్లు గుర్తుచేసుకున్నారు.

**కర్ణాటక ఐటీ విప్లవానికి మార్గదర్శి :**
1999-2004 మధ్య కర్ణాటక ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఐటీ రంగానికి కొత్త ఊపిరినిచ్చి, బెంగళూరును "ఇండియా సిలికాన్ వ్యాలీ"గా మార్చడంలో కృషి చేశారు. విద్య, ఆరోగ్యం, మౌలిక వసతుల అభివృద్ధికి ఆయన వేసిన పునాదులు కర్ణాటక ప్రగతికి మౌలికంగా మారాయి.

**విదేశాంగ మంత్రిగా ఘనత :** కేంద్ర విదేశాంగ మంత్రిగా (2009-2012) పని చేసిన ఎస్.ఎం. కృష్ణ భారత్-అమెరికా, భారత్-చైనా సంబంధాలను మెరుగుపర్చడంలో కీలక పాత్ర పోషించారు. అంతర్జాతీయ స్థాయిలో ఆయన దూరదృష్టి ప్రశంసలు అందుకుంది. కృష్ణ జీవిత యాత్ర, విధానం, సేవలు, తదనంతరం ఆర్థిక, రాజకీయ రంగాలపై చూపిన ప్రభావం శాశ్వతంగా చరిత్రలో నిలిచిపోతాయి.

# తెలంగాణ అస్తిత్వాన్ని సంస్కృతిని సాంప్రదాయాలను పండుగలను కాలరాస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం....

**జడ్పిటిసి దశరథ నాయక్**



తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్, బిఆర్ఎస్ శ్రేణులు

**కడ్తాల్ డిసెంబర్ 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కడ్తాల్ మండల కేంద్రంలోని దేవర చెరువు ఆవరణలో ఉన్నటువంటి తెలంగాణ దేవత తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేసిన కడ్తాల్ మండల నాయకులు మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ , పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కడారి రామకృష్ణ ఇతర నాయకులతో కలిసి... ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎంతోమంది అమరుల త్యాగాలు చేసి తెచ్చుకున్న తెలంగాణను ఆగము చేస్తున్న ఈ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కారు ను ప్రజలు గమనిస్తున్నారని అదేవిధంగా నా తెలంగాణ కోటి రతనాల వీణా అన్న కవుల భావాలను విస్మరించే విధంగా రేవంత్ రెడ్డి మన తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ తల్లి విగ్రహం గా మార్చారు మార్పు మార్పు అనుకుంటే వాహనాల నెంబర్ ప్లేట్లలో మార్పు, తెలంగాణ రాజముద్ర లో మాకు, తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పు ఈ మార్పుల వలన తెలంగాణ ప్రజలకు ఏమి వెసులుబాటు జరుగుతున్నది తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం మార్పు అంటారు కాంగ్రెస్ సర్కార్ ఇచ్చినటువంటి 420 హామీలను ఆరు గ్యారెంటీలను అమలు చేసే దిశగా వేసే అడుగులను మార్పు అంటారు కానీ, రాష్ట్రంలో మీరు చేస్తున్న పరిపాలన ప్రజలను అభివృద్ధి చేసే దిశలో లేకపోగా వారి మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉండడం శోచనీయం కాబట్టి ప్రజల యొక్క బాగోగుల గురించి ఆలోచన చేసి తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దిన గత కేసీఆర్ గారి ప్రభుత్వాన్ని చూసి నేర్చుకోండి అని తెలియజేశారు. రాబోవు కాలంలో ప్రజలే మీకు తగిన బుద్ధి చెబుతారని అదేవిధంగా తక్షణమే ప్రజాభివృద్ధికి మనోభావాలకు దెబ్బతీసే ప్రజా వ్యతిరేక కార్యకలాపాలను పనులను వాపసు తీసుకోవాలని మండిపడ్డారు.... ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళపల్లి నరసింహ మాజీ ఎంపిటిసి గోపాల్ మాజీ ఏఎంసి డైరెక్టర్ లాయక్ ఆలీ లక్ష్మణ చారి రామచంద్రయ్య వెంకటేష్, మాజీ వాడి సభ్యులు హెచ్ ఆర్ మహేష్, కొప్పు కృష్ణ, అంజి ,రాఘవేందర్ గణేష్, శ్రీను, కృష్ణ, శ్రీకాంత్, రాజు, తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 14న దొడ్డి కోమరయ్య కురుమ ఆత్మ గౌరవ భవన ప్రారంభోత్సవం




**కోకాపేట్, డిసెంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఈ నెల 14వ తేదీన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేత దొడ్డి కోమరయ్య కురుమ ఆత్మ గౌరవ భవన ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సూచించారు. మంగళవారం నార్సింగ్ మున్సిపల్ పరిధిలోని కోకాపేట్ వద్ద భవన ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించేందుకు ఆర్ అండ్ బి, హెచ్ ఎం డి ఏ, పోలీస్, మున్సిపల్ శాఖ అధికారులతో కలెక్టర్ సి.నారాయణ రెడ్డి భవన సముదాయాన్ని సందర్శించారు. కార్యక్రమంలో 30 వేల మంది పాల్గొననున్నారని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేష్, డిసిపి శ్రీనివాస్, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, ఇతర కుర్మ సంఘ ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అనంతరం భవన పరిసరాలను, సభా స్థలిని కలెక్టర్ పరిశీలించారు.

# టీడీపీతోనే బడుగు బలహీనవర్గాలకు మేలు



**కడ్తాల్, డిసెంబరు 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
టిడిపి తోనే బలహీనవర్గాలకు మేలు జరుగుతుందని టీడీపీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అడహాక్ కమిటీ సభ్యులు, సీనియర్ న్యాయవాది అండేకార్ యాదిలాల్ అన్నారు. సామాన్య కార్యకర్తలను నాయకులుగా తయారుచేసి దేశానికి అందించిన ఘనత టిడిపికే దక్కిందని ఆయన పేర్కొన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో మంగళవారం టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ప్రారంభించారు. డిజిటల్ సభ్యత్వాన్ని టీడీపీ సీనియర్ నాయకుడు ప్రేమ్ రాజ్ కు అందజేశారు. ఈ సందర్భంగా యాదిలాల్ మాట్లాడుతూ, "సభ్యత్వ నమోదులో దేశంలోని రాజకీయ పార్టీలకు టిడిపి ఆదర్శంగా నిలుస్తుంది. సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి. జాతీయ రాజకీయాలలో టీడీపీ క్రియాశీల పాత్ర పోషిస్తుంది. టీడీపీ మెంబర్ షిప్ తీసుకోవడం సమాజంలో ఒక గౌరవం గుర్తింపుగా మారింది. తెలుగు దేశం పార్టీ ఆవిర్భావంతో తెలుగు జాతికి ప్రపంచ వ్యాప్త గుర్తింపు లభించింది. తెలుగు జాతి ఉన్నంత వరకు టీడీపీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తుంది. కార్యకర్తలను నాయకులుగా తీర్చి దిద్ది దేశానికి అందించిన ఘనత ఎన్టీఆర్, ఏపీ సీఎం చంద్రబాబు కే దక్కింది. పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి ప్రమాద భీమా తీసుకువచ్చిన తొలి పార్టీ టీడీపీ. గతంలో రూ.2 లక్షలు ఉన్న ప్రమాద భీమాను ప్రస్తుతం రూ.5 లక్షలకు పెంచడం జరిగింది. ప్రజా సమస్యలపై టీడీపీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రేమ్ రాజ్, శివయ్య, కాలే శివ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్- II పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు





## – కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

**రంగారెడ్డి, డిసెంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఈ నెల 15, 16 తేదీల్లో జరుగనున్న గ్రూప్–II పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో పోలీస్ నోడల్ అధికారులు, అన్ని శాఖల అధికారులతో గ్రూప్- II పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 15న రెండు పేపర్లు ఉంటాయని, ఉదయం 10 నుండి 12:30 వరకు మొదటి పేపర్, మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 5:30 వరకు రెండో పేపర్ నిర్వహించబడుతుందని, 16న కూడా ఇదే సమయాలలో రెండు పేపర్లు ఉంటాయని తెలిపారు. అభ్యర్థులను పరీక్షకు ఉదయం 8:30 నుండి 9:30 గంటల వరకు అనుమతిస్తారని, 9:30 తర్వాత గేట్లు మూసివేయబడతాయని, ఆలస్యంగా వచ్చిన వారికి అనుమతి ఇవ్వబడదని తెలియజేశారు. పోలీస్ నోడల్ అధికారులు, చీఫ్ సూపరిండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని కోరారు. ఈ గ్రూప్- II పరీక్షకు జిల్లాలో 90 పరీక్షా కేంద్రాల్లో 56883 మంది అభ్యర్థులు హాజరవుతారని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో విద్యుత్ సదుపాయం, టాయిలెట్స్, త్రాగునీరు వంటి మౌలిక వసతులు సరిచూసుకోవాలని, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి, రక్షణ చర్యలు తీసుకుంటామని, జిరాక్స్ సెంటర్లు మూసివేయబడతాయని చెప్పారు. పరీక్ష సమయాల్లో బస్సుల సమయాలను మార్చాలని టీజీ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, నోడల్ అధికారులు, రీజినల్ కోఆర్డినేటర్లు, రూట్ ఆఫీసర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అయ్యప్ప భక్తులకు అన్నదానం మహాపుణ్యం..!

**-మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి .ప్రతాప్ రెడ్డీ**
**-షాద్ నగర్ చౌడమ్మ గుట్ట ఆంజనేయ స్వామి దేవాలయంలో18 వ రోజు స్వాములకు బిక్ష**



**షాద్ నగర్,డిసెంబర్ 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అయ్యప్ప స్వామి దీక్షా పరులకు అన్నదానం కల్పించడం మహా పుణ్యమని, అంతటి మహా ప్రసాదాన్ని అందించే భాగ్యాన్ని తనకు
కల్పించిన అయ్యప్ప భక్త సమాజానికి రుణపడి ఉంటానని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు,మంగళవారం చౌడమ్మ గుట్ట ఆంజనేయ స్వామి దేవాలయం లో అయ్యప్ప స్వాములకు మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ఆర్థిక సహకారం తో బిక్ష ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డీ మాట్లాడుతూ .అయ్యప్ప భక్తి సమాజం కోసం ఆధ్యాత్మికంగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిష్టతో అయ్యప్పస్వామికి పూజలు చేసే స్థానిక భక్తులతో పాటు దూరప్రాంతాల నుంచి షాద్ నగర్ వచ్చే అయ్యప్ప దీక్షా పరులకు కూడా ఉచితంగా మధ్యాహ్న భిక్ష ఏర్పాటు చేయడం నిర్వాహకులు, భక్తులకు వరించిన స్వామి శరణమేనన్నారు. అంతకుముందు ఆంజనేయ స్వామి దేవాలయం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో,మాజీ మార్కెట్ కమిటీ యాదయ్య యాదవ్ మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గునూరు విశ్వం, అయ్యప స్వామి కమిటీ సభ్యులు వన్నాడ ప్రకాష్ గౌడ్, శ్రీశైలం గౌడ్ , గున్నేలి రమేష్, పోలే రాజేశ్వర్ ,సికర్ రమేష్ స్వామి, కొంకళ్ళ చెన్నయ, కృష్ణారెడ్డి మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ బాలరాజ్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, జంగ నరసింహులు ,రాజు, అందే మోహన్ స్వామి,సతీష్ స్వామి , లక్షన్ స్వామి,చంద్రపాల్ రెడ్డి, జంగారి రవి, విజయ్ కుమార్ రెడ్డి, మురళీమోహన్ అప్పి,గోపాల్ నాయక్,అనిల్ , శ్రీధర్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, ముబారక్ అలి ఖాన్,చందు యాదవ్ కృష్ణ రెడ్డి,కిరణ్ స్వామి, రవీందర్ గౌడ్ స్వామి, మధుసూదన్ రెడ్డి, శుక్ర వర్ధన్ రెడ్డి,సురేష్ రెడ్డి, సురేష్ కుమార్, నందు ఉన్నారు.

# ఆర్ఎంపి వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి..

**ప్రభుత్వ నిబంధనలకు లోబడి సేవలు అందించాలి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్**

**జి రాజును అభినందించిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్**



**షాద్ నగర్,డిసెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్న ఆర్ఎంపి, వైద్యుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ తెలిపారు. మంగళవారం షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలలో ధన్వంతరి గ్రామీణ వైద్య నూతన అధ్యక్షుడిగా సిద్దాపూర్ రాజు ఎన్నికైన సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. . ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ప్రభుత్వ నిబంధనలకు లోబడి మాత్రమే పనిచేయాలని వారికి సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రిస్క్రిప్షన్లు, పరీక్షలు నిర్వహించకూడదని తెలిపారు. ప్రభుత్వంతో చర్చించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు రఘుపతి మహేష్ నెహ్రూ పాండు అంజయ్య రాజకుమార్ రవీందర్ రాజు శీను కుమ్మరి, సంగోజు కనకాచారి వెంకటేష్ ఆంజనేయులు సుజిత్ సింగ్ యాదగిరి గణేష్ మహేందర్ బాలకృష్ణ విజయ్ రవి మదన్మోహన్ మాతశ్రీ జానకమ్మ, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో అక్రమంగా నివసిస్తున్న బంగ్లాదేశీయులపై కఠిన చర్యలకు లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా ఆదేశాలు



**న్యూఢిల్లీ:,10 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దేశ రాజధానిలో అక్రమంగా నివసిస్తున్న బంగ్లాదేశీయులపై కఠిన చర్యలు తీసుకోవాలని లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు చీఫ్ సెక్రటరీ మరియు పోలీస్ కమిషనర్‌కు లేఖ రాసిన ఆయన, అక్రమ వలసలను నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అక్రమంగా దేశంలోకి చొరబడి నివసిస్తున్న విదేశీయులు నగరానికి భద్రతాపరమైన ముప్పుగా మారుతున్నారని, దీనిని తక్షణమే నియంత్రించాల్సిన అవసరం ఉందని సక్సేనా పేర్కొన్నారు. డేటా సేకరణ, గుర్తింపు ప్రక్రియలను వేగవంతం చేసి, వీరిని చట్టప్రకారం వెలివేయాలని లేఖలో స్పష్టం చేశారు. అక్రమ వలసల కారణంగా నగరంలో శాంతిభద్రతలు క్షీణించడంతోపాటు, మౌలిక వసతులపై ఒత్తిడి పెరుగుతోందని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశాలు కీలకమైనవి కావొచ్చని భావిస్తున్నారు.

# నాగర్ కర్నూల్ బస్టాండ్‌లో డాగ్స్ స్క్వాడ్ తనిఖీ

**నాగర్ కర్నూల్, డిసెంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ ఆదేశాలతో మంగళవారం నాడు నాగర్ కర్నూల్ బస్టాండ్ ప్రాంతంలో డాగ్స్ స్క్వాడ్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా, జిల్లా పోలీస్ అధికారులు మాట్లాడుతూ, "కొత్త వ్యక్తులు బ్యాగులు ఇతర వ్యక్తులు ఇచ్చినప్పుడు స్వీకరించరాదు. అనుమానాస్పద వ్యక్తులు లేదా అనుమానాస్పద బ్యాగులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి" అని సూచించారు.

# వెల్దండలో తెలంగాణ తల్లి విగ్రహం మార్పు పై బిఆర్ఎస్ నిరసన



**వెల్దండ, డిసెంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి పేరుతో కొత్త విగ్రహం ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు జైపాల్ యాదవ్ పిలుపుమేరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరసనగా తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, మాజీ సర్పంచులు శేఖర్, అంజయ్య, ఉప సర్పంచ్ నిరంజన్, నరసింహ, వెల్దండ మండల యూత్ మండల అధ్యక్షుడు జంగిలి యాదగిరి, మండల నాయకులు పోలి అశోక్, మధుసూదన్ రెడ్డి, జోగయ్య, హనుమంతు, కొండల్ శేఖర్, ఈదులపల్లి శీను, బాలకృష్ణ, నాగయ్య, లాలయ్య, దశరథ్, శీను గౌడ్, శకురు, రవికుమార్, రాజు, శీను, అంజయ్య, రామచందర్, సైదులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్లాస్మేట్ క్లబ్ నుండి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ



**ఆమనగల్లు, డిసెంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు ఆమనగల్లు నందు పదవ తరగతి విద్యార్థులకు సీనియర్ ఆప్తమాలజిస్ట్ డాక్టర్ లయన్ చంద్రశేఖర్ మనుమడు నిఖిల్ సాయి పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని క్లాస్మేట్ క్లబ్ రంగారెడ్డి జిల్లా నుండి పరీక్షా ప్యాడ్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మండలం మండల విద్యాధికారి పాండు మరియు స్థానిక పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ పరిశీలన



**రంగారెడ్డి, డిసెంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) ఉప వర్గీకరణపై అధ్యయనం చేసేందుకు తెలంగాణ హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి డాక్టర్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ మంగళవారం రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా, మాలలు, మాదిగలు, జంగములు, చిందులు, బేడ బుడగ జంగములు, బైండ్ల, మంగు తదితర వర్గాల ప్రతినిధులు తమ ఫిర్యాదులను కమిషన్ కు అందజేశారు. వారు తమ వర్గాల సామాజిక-ఆర్థిక వెనుకబాటు కారణంగా విద్య మరియు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పొందడంలో ఎదుర్కొంటున్న అన్యాయాలను వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అదనపు డైరెక్టర్ శ్రీధర్, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి రామరావు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అనంతరం డా. షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామంలోని ఎస్.సి. కాలనీ సందర్శించి, అక్కడి వారితో మాట్లాడి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.

## కల్వకుర్తిలో రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ క్రాస్ కంట్రీ ఛాంపియన్షిప్



కల్వకుర్తి, డిసెంబరు 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఈనెల 22న కల్వకుర్తి పట్టణంలో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ క్రాస్ కంట్రీ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించనున్నట్లు క్రీడా సమాఖ్య అధికారిణి సాములు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 1200 మంది క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణం ఈ చాంపియన్షిప్ పోటీలకు ఆతిథ్యమిస్తున్నది. క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఈ వేదిక ఉపయోగపడుతుందని తెలిపారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం

– కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద, స్థానిక కాలనీ ప్రజలు సిసిరోడ్లు, డ్రైనేజ్, వీధి దీపాలు, బోర్ వేల్స్ మరియు ఇతర సమస్యలపై వినతిపత్రాలను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డికి అందజేశారు. హన్మంత్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే వారి సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో చర్చిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, పలువురు స్థానికులు ఇంచార్జ్‌ను పలు శుభకార్యాలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పిల్లి ఆంజనేయులు, యాదగిరి, మానెయ్య, బిక్షపతి, బ్రహ్మ చారి, మధు, ఆంజనేయులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## సమాజంలో మార్పులను సైద్ధాంతికంగా ఆలోచన చెయ్యాలి

– ఎమ్ డి యూసుఫ్




కుత్బుల్లాపూర్, డిసెంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రాజకీయ సైద్ధాంతిక శిక్షణ తరగతులు షాపూర్ నగర్ పొట్లూరి నాగేశ్వర్రావు భవన్ ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ నాయకులకు నిర్వహించారు. ఈ తరగతులను ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్ డి యూసుఫ్ ప్రారంభించారు. యూసుఫ్ మాట్లాడుతూ, "కార్మికులు ఉత్పత్తిలో భాగస్వాములై రాజకీయంగా దూరంగా ఉండటం వల్ల, వారు సృష్టించిన సంపదను పెట్టుబడిదారులు అనుభవిస్తున్నారు. కావున కార్మికులు రాజకీయ సైద్ధాంతిక అవగాహన కలిగి ఉంటేనే తగిన ఫలితం వస్తుంది" అని అన్నారు. ఈ తరగతులకు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు స్వామి ప్రిన్సిపాల్ వహించగా, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు రవిచంద్ర, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ఆటో యూనియన్ కార్యదర్శి కృష్ణమూర్తి, నియోజకవర్గ అధ్యక్షుడు హరినాథ్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సామెల్, మునిసిపల్ నాయకులు, సిపిఐ సహాయ కార్యదర్శి దుర్గయ్య, ప్రజానాట్యమండలి ప్రవీణ్, భాస్కర్, ఏఐటీయూసీ నాయకులు మహేందర్, సాయులు, సామెల్, నర్సింహారెడ్డి, బాలాజీ, రాజకుమార్, పూర్ణచందర్, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# సేవా భూషణ్ అవార్డు






పాలమూరు, డిసెంబర్ 10 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)
అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవమును పురస్కరించుకొని హ్యూమన్ రైట్స్ సేవా పురస్కారాన్ని "సేవభూషణ్ అవార్డు "కాకినాడలో తీసుకుంటున్నందుకు చాల సంతోషంగా ఉందని అవార్డు గ్రహీత డా. నిచ్చన్నమెట్ల రాజేంద్రప్రసాద్ గుప్త అన్నారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గతములో తెలంగాణ రాష్ట్రంలో హైద్రాబాదులో ఎన్నో అవార్డ్స్ మా అమ్మగారితోనే కలసి తీసుకున్నాను. అయితే ఈరోజు ప్రత్యేకంగా మొదటిసారి ఆంధ్రప్రదేశ్ లో తీసుకోవడం మరియు అదికూడా నా పుట్టినరోజు కావడం సంతోషం గా



ఉంది. అయితే ఈ సంతోష సమయములో మా నాన్నగారు ఉండి వుంటే హద్దులు లేని ఆనందంగా ఉండేది. ఈ శుభసందర్భంగా నాకు జన్మనిచ్చిన మా అమ్మానాన్నకు, చదువు చెప్పిన గురువులకు, మా తోబుట్టువులు బంధువులకుబి మిత్రులకు, క్రిష్టియన్ కాలనీ వాసులకు మరియు ఈ అవార్డు అందించిన కాకినాడ టీం వారికి.... హృదయ పూర్వక ధన్యవాదములు తెలుపుచున్నానని అమ్మగారితో అవార్డు తీసుకున్న డా.నిచ్చనమెట్లరాజేంద్రప్రసాద్ అన్నారు.వసంతకుమార్ జడ్జి, రఘువీర్ విష్ణు, డీస్పీ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం





ఇబ్రహీంపట్నం,డిసెంబర్ 10 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)
మాజీమంత్రి కేటీఆర్ పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు జెర్కొని రాజు ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు . ఈ సందర్భంగా జెర్కొని రాజు మాట్లాడుతూ.. తెలంగాణ తల్లి విగ్రహన్ని మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరు సారికదాని మండి పడ్డారు. దింతో తెలంగాణ ఏర్పడిన రోజు పార్టీలకు సంబంధం లేకుండా తెలంగాణ నాతల్లి విగ్రహం అనుకుంటున్నారు. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కానీ ఇది తప్పు ఈ తెలంగాణ తల్లి గురించి కొరకు అందరం ఏకమై ఉద్యమకారుల, అన్ని కులాలు మతాలు సకలజనులు సమ్మె చేస్తేనే తెలంగాణ రాష్టం ఏర్పడి ప్రజలకు అన్ని విధాలుగా ఆదు కుందని గుర్తు చేశారు. అదే విదంగా గతంలో వేరే వేరె విగ్రహలు ఉన్నపట్టికి దానికి ఈరోజు తెలంగాణ తల్లి విగ్రహనికి ఏమి తక్కువన్నాదని కిరీటం మంగలహారం తీస్తున్నావని మండిపడ్డారు. దింతో ముందు ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహన్ని ఉంచేలా చూడాలని ప్రభుతవానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం కౌన్సిలర్ ఆకుల యాదగిరి,మంద సుధాకర్, మంద సురేష్ మండల అధ్యక్షులు బుగ్గరాములు తదితరులు పాల్గొన్నారు.

# సామరిటన్ పబ్లిక్ స్కూల్స్ ఐసిఎస్ఈ బ్రాంచ్‌కు ప్రతిష్టాత్మక గుర్తింపు.






హైదరాబాద్, డిసెంబర్ 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్):
సికింద్రాబాద్, తెలంగాణ: సామరిటన్ పబ్లిక్ స్కూల్స్, ఐసిఎస్ఈ బ్రాంచ్ (ఈసీఐఎల్, మధురానగర్, నేరేడ్‌మెట్) అద్భుతమైన గౌరవాన్ని సొంతం చేసుకుంది. జీవిత నైపుణ్యాల విద్య, ఆవిష్కరణ ప్రథమాలు, మరియు విద్యా ప్రావీణ్యం ప్రతిష్టాత్మక గుర్తింపు పొందింది.ఈ ఘనతను డిసెంబర్ 7, 2024న హిట్‌ఎక్స్ ఎగ్జిబిషన్ సెంటర్, హైదరాబాద్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిష్టాత్మక వ్యక్తులు. జీ. కిషన్ రెడ్డి, భారత



ప్రభుత్వం మంత్రి డాక్టర్ బీవీఆర్ మోహన్ రెడ్డి, ఫౌండర్ చైర్మన్, సయెంట్. భరత్ మాలిక్ మరియు కె.వి. బ్రహ్మం, చైర్మన్లు, బ్రెయిన్ఫీడ్. తెలంగాణ గ్రీన్ అంబాసడర్లు లక్ష్మా రెడ్డి మరియు విద్యా రత్న కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి. ఈ గౌరవం విద్యార్థుల కెరీర్ అభివృద్ధి, సమాజ సహకారం, మరియు స్థిరమైన విద్యా ప్రమాణాలకు పాఠశాల అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది. సామరిటన్ పబ్లిక్ స్కూల్స్ బ్రెయిన్ఫీడ్ సంస్థకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ ఘనత తన నిర్వహణ బృందం, సిబ్బంది, విద్యార్థులు, మరియు తల్లిదండ్రుల కృషికి సంబంధించినది.

# యూపీఎస్సీ సివిల్స్ ఇంటర్వ్యూకి 90 మందికిపైగా అర్హత!


## సత్తా చాటిన తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు




**న్యూఢిల్లీ,10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** యూపీఎస్సీ నిర్వహించిన సివిల్ సర్వీసెస్ మెయిన్ పరీక్షల ఫలితాలు విడుదలైన సంగతి తెలిసిందే. ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన వారికి సెప్టెంబర్ 20, 21, 22, 28, 29 తేదీల్లో మెయిన్ పరీక్షలు జరిగాయి. ఈ ఫలితాలను డిసెంబర్ 9న సాయంత్రం యూపీఎస్సీ విడుదల చేసింది. పర్సనాలిటీ టెస్ట్ (ఇంటర్వ్యూ)కు అర్హత సాధించిన అభ్యర్థుల హాల్‌టికెట్ నంబర్లతో కూడిన జాబితాను విడుదల చేసింది. ఈ ఏడాదికి మొత్తం 1056 ఉద్యోగాలను భర్తీ చేసేందుకు యూపీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది. జూన్ 16న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించి జులై 1న ఫలితాలు వెల్లడించారు. ఆ తర్వాత సెప్టెంబర్‌లో మెయిన్స్ నిర్వహించగా తాజాగా ఫలితాలు వెల్లడించారు. యూపీఎస్సీ పరీక్షలు మొత్తం మూడు దశల్లో జరుగుతాయి. ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలు పూర్తవగా త్వరలోనే ఇంటర్వ్యూ నిర్వహించనున్నారు. ఇంటర్వ్యూలో సత్తా చాటిన అభ్యర్థులను ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్, ఇతర కేంద్ర (గ్రూప్ ఏ, గ్రూప్ బి) సర్వీసులకు ఎంపిక చేస్తారు. అయితే మెయిన్స్‌లో క్వాలిఫై అయిన వారిని మాత్రమే ఇంటర్వ్యూకి అనుమతిస్తారు.

# ఆర్బీఐ గవర్నర్‌గా చివరిరోజు శక్తికాంతదాస్ కీలక వ్యాఖ్యలు

-సంజయ్ మల్హోత్రకు అభినందనలు
-మల్హోత్రకు అపారమైన అనుభవం ఉంది
- సైబర్ సెక్యూరిటీ ఆర్బీఐ ముందున్న అతిపెద్ద సవాల్
-ఆర్బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ వెల్లడి



**హైదరాబాద్, 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** సైబర్ సెక్యూరిటీ అంశం సవాల్‌గా మారుతోందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ శక్తికాంతదాస్ అన్నారు. ఆర్బీఐ గవర్నర్‌గా తన చివరిరోజున విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొత్త ఆర్బీఐ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టనున్న సంజయ్ మల్హోత్రకు అభినందనలు తెలిపారు. ఆయనకు అపారమైన అనుభవం ఉందని, సీబీడీసీ, యూఎల్ఎక్స్ వంటి ఆర్బీఐ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించే సత్తా ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. ఆయన ఇంకా మాట్లాడుతూ, సైబర్ సెక్యూరిటీ ఆర్బీఐ ముందున్న అతిపెద్ద సవాల్ అన్నారు. సైబర్ హెచ్చరికలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి కొత్త టెక్నాలజీని ఉపయోగించే అంశంపై దృష్టి సారించాలన్నారు. అలాగే, ద్రవ్యోల్బణం, వృద్ధి మధ్య సమతుల్యతలను పునరుద్ధరించడం అత్యంత ముఖమైన విషయమన్నారు. గత నాలుగేళ్లుగా కూరగాయల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, దీంతో గత అక్టోబర్‌లో ద్రవ్యోల్బణం 14 నెలల గరిష్ఠస్థాయి 6.21 శాతానికి పెరిగిందన్నారు.ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర బ్యాంకు బృందానికి ఆయన ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. ఈరోజు పదవీ విరమణ చేయనున్నానని... ఇన్నాళ్లు తనకు మద్దతుగా నిలిచిన వారికి ధన్యవాదాలు అని పేర్కొన్నారు. దేశానికి సేవ చేసే అవకాశం కల్పించిన మోదీకి ధన్యవాదాలు అని రాసుకొచ్చారు. ఆర్థికమంత్రిత్వ శాఖ, ఆర్బీఐ మధ్య గత ఆరేళ్లుగా సమన్వయం బాగుందని పేర్కొన్నారు.

# బాబు క్యాబినెట్‌లోకి నాగబాబు!?

-మంత్రి పదవిని నాగబాబుకు కేటాయించాలని నిర్ణయం!
-త్వరలోనే అధికారికంగా రానున్న ప్రకటన



**అమరావతి,10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నటుడు నాగబాబును రాజ్యసభకు పంపుతారనే ప్రచారం ఇటీవల జోరుగా సాగింది. రాష్ట్రంలో ఖాళీ అయిన మూడు స్థానాల్లో ఒకటి నాగబాబుకు ఇస్తారని ఊహాగానాలు వెలువడ్డాయి. కానీ, మూడు సీట్లకు వేరే అభ్యర్థులను ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆయనకు మంత్రి పదవి దక్కనున్నట్లు తెలిసింది. నాగబాబును మంత్రివర్గంలోకి చంద్రబాబు తీసుకోనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఏపీలో ఎమ్మెల్యేల సంఖ్య ప్రకారం 25 మందిని క్యాబినెట్‌లోకి తీసుకోవచ్చు. ప్రస్తుతం 24 మంది మంత్రులు ఉన్నారు. ఇందులో జనసేన నుంచి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, బీజేపీ నుంచి ఒకరికి మంత్రిగా అవకాశం దక్కింది. ఇప్పుడు ఏపీ క్యాబినెట్‌లోకి నాగబాబును కూడా తీసుకోనున్నట్లు సమాచారం. మిగిలిన ఆ ఒక్క మంత్రి పదవిని నాగబాబుకు కేటాయించాలని నిర్ణయించినట్లు తెలిసింది. దీనిపై త్వరలోనే అధికార ప్రకటన రానున్నట్లు సమాచార

# పామాయిల్ సాగు ప్రోత్సాహానికి కేంద్రం చర్యలు తీసుకుంటుంది

- ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ప్రశ్నకి సమాధానం ఇచ్చిన కేంద్రం



**ఖమ్మం, డిసెంబరు 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** పామాయిల్ పంట సాగు ప్రోత్సాహానికి కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి? అని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల సందర్భంగా, ఎంపీ మాట్లాడుతూ, ముఖ్యంగా నీటి ఎద్దడి ఉన్న తెలంగాణ ప్రాంతంలో ప్రత్యేకంగా ఏమైనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారా? అని లిఖితపూర్వకంగా అడిగారు. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి భగీరథ్ చౌదరి ఈ ప్రశ్నకు సమాధానమిస్తూ, పామాయిల్ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు కేంద్రం నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్- ఆయిల్ పామ్ (ఎన్ఎంఈఓ-ఓపి) అనే ప్రాయోజిత పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. 2021-22 నుంచి 2025-26 వరకు మొత్తం రూ. 11,040 కోట్ల వ్యయంతో ప్రణాళికను ఆమోదించినట్లు వివరించారు. చౌదరి మాట్లాడుతూ, ఎన్ఎంఈఓ-ఓపి ద్వారా సాగు విస్తరణ, ఉత్పత్తి, మార్కెట్ మద్దతు, సాంకేతికత బదిలీ ద్వారా పామాయిల్ సాగును పెంచడానికి కృషి చేస్తున్నామని, నీటిపారుదల, యాంత్రీకరణ, నూతన సాంకేతికత, రైతు శిక్షణ, మౌలిక సదుపాయాల అభివృద్ధిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్-ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ పామ్ రీసెర్చ్ ప్రకారం, పామాయిల్ సాగు భూగర్భ జలాల లభ్యతను ప్రతికూలంగా ప్రభావితం చేయదని తేలిందని, అరటి, చెరకు వంటి పంటలతో పోలిస్తే తక్కువ నీరు అవసరమని, బిందు సేద్యం మరియు నీటి హార్వెస్టింగ్ నిర్మాణాలతో పాటు ఆయిల్ పామ్ ప్లాంటేషన్‌ను ప్రోత్సహిస్తున్నామని, తెలంగాణలో సబ్సిడీ ఇస్తున్నామని వివరించారు.

# దేవి గ్రాండ్ హొటల్లో బీసీ సేన సమావేశం

-అన్ని జిల్లాలలో జిల్లా కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటన
-బిసి సేన రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్



**షాద్ నగర్,డిసెంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** నాలుగు కోట్ల జనాభా గల తెలంగాణలో రెండు లక్షల పై చిలుకు బీసీ జనాభా ఉన్నప్పటికీ వారు విద్యా, ఉద్యోగ, రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగకపోవడంతో బీసీలను విద్యా ఉద్యోగ ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా ఎదుగుదల చేయాలనే ఉద్దేశంతో బిసి సేన ఏర్పాటు చేయబడిందని, అలాగే తెలంగాణలోని అన్ని జిల్లాలలో జిల్లా కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే మహబూబ్నగర్ జిల్లాలో కమిటీ ఏర్పాటు చేశామని ఈరోజు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాకు పెద్ద సన్నాసిరావును నూతన అధ్యక్షులుగా నియమిస్తున్నట్లు బీసీ సేన జిల్లా యువజన అధ్యక్షుడు శ్రీధర్ వర్మ ముదిరాజ్, బీసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్ అధ్యక్షతన ప్రకటించారు. బీసీ సేన రాష్ట్ర కార్యదర్శి మానపాటి ప్రదీప్ ఆధ్వర్యంలో, రాష్ట్ర అధ్యక్షుడు మెట్టు కాడ శ్రీనివాస్ అధ్యక్షతన బీసీ సేన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా దిశలు విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ సామాజికపరంగా ఎదగాలని ఉద్దేశంతో రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్ ఒంటరి పోరాటం చేస్తున్నారని, మనందరం కలిసికట్టుగా సహాయ సహకారాలు అందించుకొని అందరం ఒక్కటై పోరాడితే బీసీలకు రాజ్యాధికారం సాధించడం సులువు అవుతుందని ఈ సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మేడ్చల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెద్ద సన్నాసిరావు మాట్లాడుతూ తనకు న్యాయవాదిగా ఎంతో అనుభవం ఉందని, నూతన బాధ్యతలతో బీసీలకు విద్యా వృత్తి ఆర్థిక రాజకీయ సామాజికపరంగా ఎదగడానికి సంపూర్ణ సహకారాలు అందిస్తానని, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్, జిల్లా బిసి సేన అధ్యక్షుడు క్యాసెట్ శ్రీనివాస్, జిల్లా యువజన అధ్యక్షుడు శ్రీధర్ వర్మ ముదిరాజ్, బాలకృష్ణ, యాదయ్య, వేణు తదితరులు పాల్గొన్నారు.


# యాచారం మండలంలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం





**యాచారం, డిసెంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** యాచారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ 2024 మండల స్థాయి క్రీడా పోటీలను మంగళవారం జిల్లా సంక్షేమ అధికారి, యాచారం మండల ప్రత్యేక అధికారి సంధ్యారాణి తో కలసి ఎంపీడీఓ నరేందర్ రెడ్డి ప్రారంభించారు. మొదటి రోజున వాలీబాల్ పోటీలను వైభవంగా నిర్వహించారు. గ్రామీణ స్థాయి క్రీడాకారులు పోటీల్లో సత్తా చాటి, మండల స్థాయి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఈనెల 20 న జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొంటారని ఎంపీడీవో తెలిపారు. క్రీడలు మానసిక మరియు శారీరక ఉల్లాసానికి ఎంతో మేలు చేస్తాయని ఆయన అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి సంధ్యారాణి మాట్లాడుతూ, "ఆటలో గెలుపోటములను క్రీడాకారులు సమానంగా తీసుకోవాలి. ఉత్తమ క్రీడాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం



**ఆమనగల్లు, డిసెంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపులో భాగంగా ఈరోజు ఆమనగల్లు పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పత్య నాయక్ మాట్లాడుతూ, "పార్టీలు మార్చినంత ఈజీగా తెలంగాణ చరిత్రను మార్చలేరు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ మేధావులు, విద్యార్థులు కీలక పాత్ర పోషించారు. తెలంగాణకు ప్రాణవాయువు బతుకమ్మని చెరిపేయడం మంచి పద్ధతి కాదు. ప్రభుత్వాలు మారుతూ ఉంటే తెలంగాణ చరిత్రను మార్చుతూ ఉంటారా?" అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు ఎంగలి రఘు, బాలస్వామి, సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సోనా శీను నాయక్, పార్టీ యూత్ ప్రెసిడెంట్ వద్దే వెంకటేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు లండన్ యాదయ్య, జగన్, గణేష్, బైరుపుల రమేష్, మహేష్, గణేష్ నాయక్, పూసల భాస్కర్, ఆనంద్, భయ్యా దేవేందర్, విక్రమ్ మరియు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.